వింతచుట్టరికాలు

1

ఇదుగో! మిమ్మల్నే, పిలుస్తుంటే పలకరేం.

" . ... "

"గంటసేపటినుంచి నోరుపడిపోతున్నా పలకరేమండి! అయినా అంత మొండితనం యేమిటి."

"ఊఁ". ...

"అబ్బ! ఎప్పుడు యేమిటా రాత! పొయ్యిమీద కూర మాడిపోతోంది, కాస్త అబ్బాయిని తీసుకుంటారేమోనని పిలిచా."

"ఎప్పుడు యెవరెత్తుకు కూర్చుంటారు. పిల్లలతో ఆడుకుంటూ కూర్చుంటే ఆఫీసు పని యెవడు చేస్తాడు నీ తాత."

"కాసేపు పిల్లడిని యెత్తుకోడానికి అంత కష్టమైతే, ప్రొద్దస్తమానం యెత్తుకుని తిరిగే నాకు యెట్లా వుండాలండీ?"

"మహా యెత్తుకొని యేడ్చినట్లు, సరేలే! అక్కడ కూర్చోపెట్టి వెళ్ళు"

"బల్లమీద కూర్చోపెడితే క్రిందపడతాడేమో! కాస్త మీ వొళ్ళో కూర్చోబెట్టుకొని ఆడిద్దురూ"

"ఎందుకు? వంటిని గుడ్డల్ని పవిత్రం చేయడానికా"

"అబ్బబ్బ! తీసుకోండి! అక్కడ కూర బొగ్గులైపోతోంద"ని వంటింట్లోకి పరుగెత్తింది రాధ.

.. ..

.. ..

...   .

"నేను మొట్టమొదటే చెప్పేను, పిల్లాడిని రాసుకునే బల్లదగ్గరకు తీసుకురావద్దే అని. ఇప్పుడు ఆ కాగితాలనిండా కరాబు చేశాడు"

"ఫరవాలేదు లెండి! చిన్నపిల్లాడు. వాడికేం తెలుసు?"

"సరేలే, తీసుకో, తీసుకో మహా పెనకేసుకు వచ్చావు ముద్దులకొడుకుని"

"కాక,.. అదుగో యెవరో వీధితలుపు కొడ్తున్నట్లున్నారు. మా నాన్న వచ్చాడేమో" అంది రాధ.

నేను వెళ్ళి వీధితలుపు తీశాను సుమారు 50 సంవత్సరాలు వయస్సుగల ముసలాయన, ఆయన భార్య అనుకుంటా ఒక ముసలావిడ, ఇద్దరు చిన్నఅమ్మాయిలు తలుపు దగ్గర నిల్చున్నారు వీరినందరిని చూచేటప్పటికి నాకు పైప్రాణాలు పైనే యెగిరిపోయినై. అసలే రేషనింగురోజులు. ఇంతమంది చుట్టాల్ని యెట్లా...వారంకిచ్చే బియ్యం మంగళవారం సాయంత్రానికే అయిపోతై రెండుపూట్లా తింటే. ఏ వస్తువా యెటువంటి ఆపదసమయంలోనూ *Black Market* లో కొనను అని, కమ్యూనిస్టు సిద్ధాంతాలుగల నా ముఖ్యస్నేహితుని వద్ద దేముడిసాక్షిగా ప్రమాణం చేశాను. అంగువల్ల ఒకపూట వరిఅన్నం తిని రెండవపూట చపాటీతో గడుపుతున్నాము. ఇప్పుడు బియ్యం యెక్కడనుండి తీసుకురాను అని దిగులు యెక్కువైయింది. ఈ విచారంతో కొంతసేపటివరకు నా నోరు పెగలలేదు.

"మోహన్‌రావుగారి యిల్లు యిదేగదండీ" అన్నాడు గుమ్మంలో అడుగుబెడుతూ.

"అవును! లోపలకు దయచేయండి" అన్నా.

లోపల ఆయనకు కుర్చీ చూపించాను. కుర్చీలో కూర్చుని ఆయన చుట్టకు నిప్పు ముట్టించాడు. ఆయనతో వచ్చిన ఆడవాళ్ళు రాధతో మాట్లాడుతున్నారు.

"మిమ్మల్ని చూచి చాలా రోజులైంది. అందుకనే గుర్తుపట్టలేకపోయాను" అన్నాడు.

"అవును. బహుశ నన్ను పెళ్ళిలో చూచారనుకుంటా."

"అప్పుడు చూచాను మిమ్మల్ని. మళ్లా యిప్పుడు చూచాను. చాలా మారిపోయారు గుర్తుపట్టలేకుండా అయిపోయారే."

"ఇంకా గుర్తుపట్టడమేమిటండి? ముసలివాళ్లమైపోతే"

"అరే! సరిగ్గా 25 సంవత్సరాలైనా నిండలేదు. అప్పుడే ముసలివాళ్లయినారనుకుంటే ఇక మాబోటివారి సంగతేమిటండీ. మేమే మనుకోవాలి"

....

"మీ కెక్కడ వుద్యోగం?" అన్నాడాయన.

"ఇక్కడే. ఈ వూళ్ళోవున్న సినిమా హాల్సుకి *Engineer* గా వుంటుంటా."

"మీకు యెంతన్నారు జీతం."

"ఈ వూళ్లోవున్న హాలువాళ్ళందరు తలా రెండొందలు యిస్తుంటారు. మొత్తం మీద నెలకు హీనం 7, 8 వందలన్నా వస్తూంటుంది."

"అయితే మంచి వుద్యోగమే"

.. ..

"అమ్మాయి! రాధా?" అన్నాడు.

"వస్తున్నా మామయ్యా" అని అక్కడకువచ్చింది

"కులాసాగావున్నావామ్మా"

"ఆ! కులాసాగానేవున్నా"

"ఎన్నో నెలన్నావు?"

"మొన్నే యెనిమిదో నెల వెళ్ళి, తొమ్మిదో నెల ప్రవేశించింది"

"ఏమిటండి అల్లుడుగారు! 9వ నెల ప్రవేశించిన అమ్మాయిని పుట్టింటికి పంపలేదు" అన్నాడు నావైపుతిరిగి.

"ఆ! అది ఇక్కడే పురుడు పోసుకుంటానందండి"అన్నా.

"ఇక్కడెందుకమ్మా! అక్కడనాన్న, అమ్మ, అందరుండగా" అన్నాడు రాధవైపుతిరిగి.

"అది పల్లెటూరు! అవసరమొచ్చినప్పుడు మంత్రసానులు, వాళ్లు వుంటారో, వుండరో.. అవస్థ పడాలని..." అంది రాధ.

అసలు ఇంతకీ ఈయనెవరో చెప్పలేదే, నాకేమాతాడో! బహుశామామగారి వరసఅయుంటాడు లేకపోతే అల్లుడని యెందుకు సంబోధిస్తాడు. అయినా అడుగుదామా! ఛ! ఛ! అడిగితే బాగుండదు. ఇప్పుడు వీళ్ళందరికీ కనీసం 6 శేర్ల బియ్యమన్నా కావాలి. యెక్కడనుంచి తీసుకురాను? పోనీ *Black* లో బియ్యంకొంటే. ఛ! ఛ? నీమానికి వ్యతిరేకం ఇన్నాళ్ళనుండి కాపాడుతున్న నీమం అంతరించదూ! ఏమైనా సరే నీమానికి భంగం

★ శ్రీ నెప్పల్లి మోహనకుటుంబరావు ★

కలిగించకూడదు. ఆయన రాధతో హాస్యం చేసుకుంటున్నాడు కొంతసేపటికి ఆయన భార్య పిలవగా రాధ యెందుకో లోపలకు వెళ్ళింది.

“యేమిటి ! దీర్ఘాలోచనలో ఉన్నారు” అన్నాడు నావైపుకు తిరిగి.

“ఎబ్బే ! ఏమిలేదు, మిమ్మల్ని యెక్కడో చూచినట్లు జ్ఞాపకం. యెక్కడాని”

“మీ వివాహానికే చూచారు నాపేరు మాధవరావు. మీ మామగారు శ్రీనివాసరావు గారు నాకు సయానబావ అవుతాడు. అంటే మా చెల్లెల్ని ఆయనకిచ్చాములెండి”

“ఓహో ! అదా బంధుత్వం”

“వస్తూపోతుంటేనే గదండీ బంధుత్వం; లేకపోతే యేముంది”

“అవును, అవును ”

“ఇదుగో ! మిమ్మల్నే” అని పిల్చింది రాధ.

“వస్తున్నా !”

ఇప్పుడే వస్తానని మాధవరావుగారితో చెప్పి లోపలకు వెళ్ళేను రాధనాపడకగది దగ్గర మంచంమీద కూర్చునివుంది. ఆయనతోవచ్చిన ఆడవాళ్లు స్నానం చేస్తున్నారనుకుంటా

“పిలిచావా” అన్నాను మెల్లిగా బుగ్గమీద మీటుతూ

“అబ్బా ! యేమిటి వేళాకోళం యెవరన్నా వచ్చినప్పుడు కూడా . .”

“సరలే ! అసలు యెందుకు పిలిచావు?”

“అవసరంలేకుండా పిలవడానికి నాకేం పనీపాటా లేదనుకున్నారా?” అంది మూతి ముడుచుకొని.

“అయితే త్వరగా చెప్పు ”

“ఆ ! మరి బియ్యం సంగతి ఎట్లా అని ! వీళ్ళపెట్టెలు అవి చూస్తే పెద్ద మకామే వేసేటట్లున్నారు. పోనీ లెండి, సమయానికి వచ్చారు. ఒక బస్తా బియ్యం *Black Market* లో కొన్నామంటే పురుడు వెళ్ళిపోతుంది”

“ఏడిచినట్లుంది, నీ ఆలోచన. ఇంతమందిని ఒకపూట భరాయించడం యెలాగానిసే చూస్తుంటే నెలల తరబడి వుంచుకుందామంటావు. నీకేం తెలుస్తుంది ఆ కష్టం, పడేవాడికి తప్ప. అయినా చుట్టాలుయెవరన్నా తమ తరఫు వాడువస్తే సరి, భూమి ఆకాశము కనబడదు. కొత్త భూమి చూసినదు మరీ......అన్నాను. ఇంతలోనే. ఆయన భార్యాగాముల్ను—

“రాధా ! ఇటు రామ్మా ఒకసారి” అంది గదిగుమ్మందగ్గరకువచ్చి.

“వస్తున్నా అత్తయ్యా” అందిరాధబిగ్గరగాః గుమ్మందగ్గరకువచ్చిన ఆవిడను చూడకుండా.

“ఆవిడపిలుస్తున్నట్లుంది. మరి బియ్యం సంగతి యేంచాశావు. మన ఇంట్లోవున్న బియ్యం ఈపూటకే సరిపోతేమరి, రేపు ప్రొద్దునకు యెట్లా”

(19–వ పేజీ చూడండి)

ఎన్నడైనా మీరు

భూమి దున్నుట కొరకై

ఏనుగు కొంటారా ?



కొనేరదు, కదూ ? ఎంతోమంది బ్యాటరీ రేడియో శ్రోతలు, తక్కువ పవర్ అవసరమైన సెట్లుతో వినుటకు వీలుండినను, ఎక్కువ పవర్ మరియు ఎక్కువ వ్యయము చేయనిదే పనిచేయనటువంటి రేడియో సెట్లు వాడుచున్నారు.

అధిక ధ్వని నిచ్చుట కొరకై తయారు చేయబడిన రేడియో త్వరగా మరియు అనవసరముగా ఎంతో పవర్ నష్టము చేయును.

తక్కువ పవర్ సెట్లు బ్యాటరీ పవర్ ఎంతో పొందికగా వాడును మరియు ఎల్లప్పుడు మీ సొమ్ము కాపాడును. కనుక, మీరు బ్యాటరీ సెట్ కొనేటప్పుడు తక్కువ పవర్ అవసరమైనటువంటిది మరియు అత్యాధిక ధ్వని వియ్యకుండా తృప్తికరమగు ధ్వనినిచ్చేటటువంటిదే కొనండి.

సర్వదా

EVEREADY

TRADE-MARK

ఎవరెడీ రేడియో బ్యాటరీలు వాడండి

ప్రపంచకములో శ్రేష్ఠమైన రేడియో బ్యాటరీలు

నేషనల్ కార్బన్ తయారీక

వింత చుట్టరికాలు

(15-వ పేజీ తరువాయి)

"రేపు ప్రొద్దునకు ప్రక్క వారింట్లో బదులుతీసుకుంటా"అంది.

"*Very Good.* తెలివంటేనీదే తెలివి! అందుకనే యెప్పుడో 'బుద్ధికి బృహస్పతి వని' బిరుదుతమరికి.. .ఇవ్వబడింది ఆవిడ మళ్ళీ పిలుస్తున్నట్లుంది. వెళ్ళి చూచిరా ఏమిటో"

"వస్తున్నా" అంటూ రాధ వంటింట్లోకి పరుగెత్తింది.

ఆఫీసు గదిలోకివచ్చి కుర్చీలో కూర్చోబోతుంటేసరికి టంగ్ ! టంగ్ మని అయిదు గంటలు కొట్టింది.

"అరే! రే! అప్పుడే అయిదయిందే" అన్నా.

"మీ *Work* యెన్నింటి కేమిటి" అన్నాడు మాధవరావుగారు.

"సాయంత్రం ఆరుగంటలనుండి యెనిమిది గంటలవరకు"

"అయితే ఫరవాలేదులెండి ఇంకా గంట టైముందిగా."

"అబ్బే! స్నానం అదీ చేసేటప్పటికి ఈ గంట సరిపోదండి."

"ఈ వూళ్ళో మంచి సినిమాలేమన్నా వున్నయ్యాండి" అన్నారు రావుగారు.

"చూడాలేగాని మంచి సినిమాలు లేకేమండి" అన్నా విసుగ్గా.

అసలు నేను రాధ సినిమాకు వెళ్దామని వంట త్వరగా చేయిస్తే, ఇంతలో వీళ్ళు తయారు. చుట్టాలట! చుట్టాలు! అసలు వీళ్ళకి *Manners* తెలియవు. అవతలవాళ్ళ కష్టాలు ఆలోచించరు. నా మటుకు నేను యేవూరువెళ్లినా, యెంతమంది మిత్రులు చుట్టాలూ వున్నా, హోటల్ లోనే భోంచేస్తాను. ఒకర్ని కష్టపెట్టడం నాకసలు యిష్టముండదు. అటువంటి నాకు వీరందరూ యేమిటి? భగవంతుడి పరీక్షంటే ఇదే కాబోలు.

"ఇక్కడ లక్ష్మిటాకీస్‌లో యే సినిమా ఆడుతోందండి" అన్నాడు నా ఆలోచనలను చీల్చివేస్తూ.

"మల్లీశ్వరి అది చాలా బాగుంటుంది."

"అయితే మేము యివ్వాళ దానికి వెళ్తాము. రాధను కూడా పంపండి."

"...ఆ, అది రాదులెండి. అది కూర్చోలేదు" అన్నా నేలవైపు చూస్తూ.. ...

"ఇందాక అడగటం మరిచా మీతో వచ్చిన ఆ యిద్దరమ్మాయిలు మీ కుమార్తెలేనాండి." అన్నా.

"అవునండి" అన్నాడు రావుగారు.

"అయితే *Family* తో యేదో ముఖ్య విషయ ముంటేనేగాని తమబోటివారు బయల్దేరడం ." అన్నా అసంపూర్తిగా.

"అవును. అవును. వుయ్యూరులో మా తమ్ముని కుమారుని వివాహమైతే అక్కడకు వెళ్ళివస్తూ, నాలుగురోజు లుండిపోదాము, మళ్ళీ ఈ ప్రాంతాలకు యిప్పట్లో రాం గదా అని.." అన్నాడు రావుగారు.

"అవును. దూరంనుండి రావడం..." అన్నా లోపల కోపమున్నా పైకినవ్వుతూ. ఇంతలోకి రాధ ఆఫీసుగదిలోకి వచ్చి అత్తయ్య రమ్మంటోందని రావుగారితో చెప్పింది. ఆయన లోపలకు వెళ్ళేడు. ఆయనతో బాటు రాధకూడా లోపలకు వెళ్లింది.

అసలు పురిటికి వీళ్లందరుండి, రాధ పురిటిమంచంమీదవుంటే యిల్లంతా దుబారా చేస్తారు ఇదిగాక ఇప్పుడు బస్తా బియ్యం *Black Market* లో 80 రూపాయలమ్ముతోంది. వాళ్లు పురిటిదాకావుంటే కనీసం రెండుమూడు బస్తాల బియ్యమన్నా కావాలి. *Black* లో కొన్నామంటే మన నియమం నశించినట్లే మిత్రుడికి ద్రోహమా! చా! చ! యేమైనాసరే *Black* లో బియ్యం కొనను. మరి కొనకపోతే రేపటి నుండి బియ్యం యెట్లా? వీళ్లు రేపు వెళ్ళిపోతే నాకేమీ అవస్తుండదు. కాని వెళ్లరు గదా!...సరె! వీళ్ళని యెట్లాగయినా యిక్కడనుండి వెళ్లేటట్లు ప్రయత్నిస్తాను ఆ తరువాత యేమైతే అది. రాధకేం తెలుసు ప్రపంచంయొక్క నడవడిక. వట్టి అయాయకురాలు. అయినా చుట్టాలంటే దానికెందుకో అంత అభిమానం. దాని మనస్సటువంటిది. మళ్లా ఈ ప్రేమ వాళ్ళకుంటుందా-యే కోశానా వుండదు! చుట్టానికి బాగున్నవాడి నెత్తిన చేతులు పెడదామనేగాని వాడిని బాగుచేద్దామని ఆలోచన చస్తేవుండదు. మా తరఫువాడే అయితే వెళ్ళమని చెప్పేసేవాడిని అసలు మా తరఫువారికి నా సంగతి తెలుసుగా అందుకనే ముందుగానే జాగర్తగా వుంటారు మా వైపువారు. వీళ్ళకిమల్లే వచ్చి మకాం వేయరు ఇంతలోకే 'టంగ్!' మని అరగంట కొట్టింది. అరె! అప్పుడే అయిదున్నరయిందే. ఇక బయల్దేరాలి మొఖం రుద్దుకుని. హాల్సు *Inspection* వుందిగా. నెమ్మదిగా వెళ్ళవచ్చనుకుంటే వీళ్ళొకళ్లు యింటినిండా చీదరగా. వంటింటినిండా ఆడవాళ్లే సిగ్గన్నా లేదు. కాళ్లు జాపు కూర్చున్నారు. ఇప్పుడు స్నానాలగదికి యెట్లా వెళ్లడం. అందుకనే అద్దెకు తీసు

రు 1000 బహుమానం

లెపర్స్ క్యూర్

(రిజిష్టర్డు)

కుష్టు, బొల్లి, సుఖరోగాదులకు గ్యారంటీ చికిత్స.

అన్ని భాషలలోను కేటలాగు ఉచితం.

లక్ష్మి అండ్ కో

(రిజిష్టర్డు)

H O వాల్తేరు, ఆర్. యస్.

బ్రాంచీలు:

2/135 బ్రాడ్వే, మదరాసు.
గాంధినగర్, విజయవాడ.
కటక్, సికింద్రాబాదు,
రాజమండ్రి etc

నపుంసకతైలం

అంగ నరములు బలహీనత చెంది చిన్నదైన, తిర్గి యధాప్రకారమై పూర్తి సౌఖ్య మనుభవించుటకు 45 యేండ్ల ప్రఖ్యాతి చెందినది.

1 సీసా రూ.10/కల్దార్ల వి.పి.రూ 1-0-0.
ఆర్డరుతో రు 1/- పంపవలెను.

డా॥ రత్నం సన్స్ మెడికల్ హాల్
మలకపేట బిల్డింగ్స్,
హైద్రాబాద్, దక్కన్.

ఒక గంటలో యౌవ్వనము

కామస్తంభన

ధాతుపుష్టి వంసారసుఖము నిచ్చుటలో సాటిలేనిది విరాళచెందిన వృద్ధులయందు శక్తి, ఉత్సాహము నిచ్చును రు 2-8-0

మదన మంజరి ఫార్మసీ

184, చైనా బజారురోడ్డు, మద్రాసు
బెజవాడ-శ్రీనివాస మెడికల్ ఏర్పు పార్కు రోడు, రాజమండ్రి—ఈశ్వరదాస్ & కో, మెయిన్ రోడ్డు, నెల్లూరు ఆర్యన్ ఫార్మసీ.

కు సేటప్పుడు స్నానాలగది మార్పించండి అని ఇంటాయనతో చెప్పి మరీ యింట్లో ప్రవేశించా - ఆయన యేసెల కాసెల అద్దె ముందుగా వసూలు చేసుకోవడమే కాని అద్దెవాళ్ళ చిక్కులు వినడం ఆయనకు అనవసరమంట. చేరేటప్పుడు తియ్యగా మాటలు చెప్పడం. చేరినతరువాత అనవసరం. అందుకనే సొంతకొంప వున్నవాడి పని హాయి అన్నారు తెలిసిన పెద్దలు. ఇంకా కదలలేదు. యివ్వాళ వంటింట్లో నుంచి ఆడవాళ్ళు లేచేటట్లు లేరే!

"రాధా" అని గట్టిగా పిల్చాను.

"వస్తున్నా" అంటూ నాగదిలో ప్రవేశించింది.

"చుట్టాలువచ్చారని వాళ్లతోనే స్వర్గం మోక్షమైతే యెలా? కాస్త మాముఖం కూడా చూడు"

"అబ్బ! పోదురు. మీ కెప్పుడూ వేళాకోళాలు. ఎప్పుడూ ఇంతే"

"వాళ్ళతో సినిమాకటు వెళ్ళు అంత మోజుగలదానివి."

"వాళ్ళతోనా! నేను వెళ్ళను"

"యేం"

"నాకు మీతో తప్ప యెవ్వరితో వెళ్ళినా చీమలు, జెర్రెలుపాకినట్లుంటుంది"

"సరేగాని, ఉద్యోగానికి టైమయింది. కాశిని మొఖానికి నీళ్ళు, సబ్బు పారేస్తే చాలు. అక్కడ ఆడవాళ్లున్నారు, యేమనుకుంటారోనని యిందాకటినుంచి- ఇప్పుడు కూడా అటురా బుద్ధి కావడం లేదు"

"పాపం అంటూ ముఖంవంక చూస్తూ ఇంట్లోకివెళ్లి నీళ్లు సబ్బు తెచ్చింది మొఖం రుద్దుకుని తుండుగుడ్డకోసం నిల్చున్నా. అలవాటు ప్రకారం రాధవచ్చి మొఖం తుడిచివెళ్ళింది. తల దువ్వుకొని సైకిల్ బయటపెట్టేను; ఉద్యోగానికి పోవడానికి అప్పుడే టయిం ఆరు పది నిమిషాలైయింది. వెధవది శీతాకాలం పూర్తిగా పోయి వేసవికాలం పావువంతు ప్రవేశించినా యింకా సాయంత్రం దబ్బునే ప్రొద్దుగూకుతోంది ఇంతలోకి రాధవచ్చి సంచియిచ్చి "బజారుమీదు గావచ్చేటప్పుడు మంచి బంగాళదుంపలు 1 వీశెడు తీసుకురండి" అంది

వాణీ కాలేజి రాజమండ్రి.
1952 మార్చి మెట్రిక్‌పరీక్షలో 13 గురికి 10 మందిన్నీ 77%. S.S.L.C, పరీక్షలో 12 గురికి 10 మందిన్నీ 83% ప్యాసయిరి ఇంకా ఆంధ్రా ఇంటరు, బి ఏ అడ్మీరు & ఇంటరు పరీక్షలకు తయారుచేయుదుము. హాస్టలు వసతులు బాలికలకు ప్రత్యేక తరగతులు. ప్యాసుకు పూచీ

"చిత్తం! చిత్తం!" అంటూ సైకిల్ యెక్కేను.

2

"తలుపు! తలుపు" అని తలుపు కొట్టేను.

"వస్తున్నా"

"మీకేనా యింకెవరికో ననుకున్నా" అంది రాధ తలుపుతీస్తూ.

"వారందరు లేరా? ఎక్కడకు వెళ్ళేరు?"

"మల్లీశ్వరి సినిమాకు వెళ్ళేరు.

"భోజనం చేసే వెళ్ళేరా"

"లేదు! వచ్చి భోజనంచేస్తామన్నారు"

"ఊఁ! వీళ్ళకి యిక్కడవడ్డన చేసేందుకున్నారని తేరగా మనుష్యులు"

"అబ్బా! యెందుకండి చుట్టాలంటే అంత విసుగు"

"విసుగుకాకపోతే యేమిటి! పచ్చగా వున్నప్పుడే వీరందరూ చీమలులాగా చేరేది. కష్టంలోవున్నప్పుడు ఒక్కళ్లూ రారు!

"మీచుట్టరికంలాగా అన్ని చుట్టరికాలుంటయ్యా, మీచుట్టాలు రుక్మిణమ్మగారు, విశాలక్షమ్మగారివలె పొడగిట్టని వాళ్లుంటారనా మీవూహ."

"కాకపోతే, మీవాళ్లుమటుకు మహా పత్తిత్తులేమిటి"

"మీబంధుత్వంకన్న చాలానయం. కాకిచేత కబురంపినా నిమిషాలమీద వచ్చి వాల్తారు

"అట్లాగా! సరే, మీ బంధువులు కూడా, మా బంధువుల మాదిరే ఆపదలో ఆదుకోరని రుజూచేస్తాను. మరి నాకేమిస్తావు"

"మీరలా యెప్పటికీ చేయలేరు" అంది సీరియస్‌గా ముఖంపెట్టి

"చేస్తే" అన్నా నవ్వుతూ.

"మీరలా చేయగలిగితే యెలాగైనా మా నాన్నను ఒప్పించి మీచేతి గడియారానికి బంగారుగొలుసు కొనిపిస్తా" అంది గడియారం వంక చూస్తూ.

"ఓ! సరె" అన్నా సంతోషంగా.

"మరిమీరుఓడిపోతే?" అందిరోషంగా.

"నేను ఓడిపోతే యేం చేయాలో నీవే చెప్పేస్తే బాగుంటుంది"

"నాకు నెక్‌లెస్ చేయించాలి."

"ఓ! తప్పకుండా చేయిస్తా."

"సరే"

"సరే"

"రేపే పందెం మొదలు"

"మరి నేను చెప్పినట్లు చేయాలి" అన్నా వేలు చూపిస్తూ.

"ఆ! చేస్తా" అంది.

ఇద్దరం అన్నం తిన్నాము. రోజూ అన్నం తినగానే పడుకోవడం నాకు అలవాటు ఇవ్వాళ వాళ్ళకోసమైనా చచ్చినట్లు పదిగంటలదాకా మేల్కొని వుండాలి. నా పందెం గురించి ఆలోచిస్తున్నా. గంటలు, నిమిషాలు గిర్రున తిరిగిపోతున్నవి. అప్పుడే పదిన్నరయింది. ఇంతలోకే వాళ్ళు వచ్చారు. వాళ్ళు లోపలకు వెళ్ళిన తరువాత నేను తలుపు వేసి పడుకున్నా.

అనుకున్నప్రకారం మొన్నాడు ప్రొద్దున రాధ నిద్రమంచంమీదనుండి లేవకుండా నొప్పులు పడ నారంభించింది. నేను వెళ్లి మంత్రసానిని తీసుకువచ్చా ఈ విషయం మంత్రసానితో ముందే చెప్పడంచేత అది వచ్చి పరీక్ష చేసి కాన్పు బహుశా సాయంత్రం రావచ్చంది.

"అయితే ఈ పూట అన్నం పెట్టమన్నారా" అన్నా.

"అడిగితే పెట్టండి. లేకపోతే పాలు యివ్వండి"

". . . ."

మంత్రసాని వెళ్ళిపోయింది. ప్రొద్దున్నె కాఫీలు. కాఫీ పరికరాలన్ని యెక్కడున్నయ్యో చెబితే వాళ్లు కాఫీ కాచి నాక్కాస్త రాధకు కాస్తా పోస్తారుగా! అట్లా కాదుట! వాళ్ళు అవ్వన్నీ పాడుచేస్తారుట హోటల్‌కి వెళ్లి కాఫీ తీసుకురమ్మంటుంది. సరే! యేం చేస్తాం అని కాఫీ; టిఫెన్ తీసుకువచ్చా. బిల్లు చూసేటప్పటికి నా గుండె ఆగిపోయినంత పనైయింది రెండురూపాయల పదమూడణాలే! చచ్చాం! అసలు వీళ్లొచ్చింది దేనికి? వొదిలించడానికేగా! ఇంతకీ వాళ్ళ ననవలసిన పని లేదు తోలి నేజేసిన. శివరావుగారు చక్కగా పాడేరు. ఆ పాట నాకు బాగా సరిపోయింది ఇప్పటి పరిస్థితులలో.

కాఫీలు అయ్యేటప్పటికే 8 గంటలయింది. నేను ఆఫీసుగదిలో కూర్చుని వ్రాసుకుంటున్నా రావుగారి ధర్మపత్ని సీతమ్మగారు రాధ గదిలో కూర్చుని పత్రిక చూస్తోంది వంటసంగతి . దేవుడికి తెలుసని గాముల్నా ఆవిడ వూహ! రావుగారు యేదో పనుండి బయటకు వెళ్ళేరు. ఎంతసెపటికీ కదలకపోవడం చూసి రాధ—

"అత్తయ్యా! కాస్త ఈ పూటకు మడిగట్టుకుంటావా! నాకు చూస్తే నొప్పులు తగ్గలేదు ఆయనకు పది గంటలకే అన్నం తినటం అలవాటు అందుకనే రోజూ

వంటైన తరువాతగాని యోపని చేయను" అంది

".. అట్లాగేనమ్మా" అంది రావుగారి ధర్మపత్ని, కొంచం ఆలోచించి.

3

ఉదయం పదకొండు గంటలయింది వేసవి కాలం అవడంవల్ల యెండమాంచి తీక్షణంగా వుంది. మాధవరావుగారు, సీతమ్మగారు వంటింట్లో యేదో మాట్లాడుకుంటున్నారు. వంటింటికీ రాధ పడుకున్న గదికీ ఒక వరండాయే అడ్డం రాధ గదిలోకి వెళ్లి కొంత ఫ్లాస్కులో కాఫీ త్రాగుతున్నా. రాధ నావంక చూచి నవ్వింది. తన పందెం గెలవబోతున్నాదని.

"సరేలే కాని యెవ్వరు గెలుస్తారో చూద్దాంగా" అన్నా నవ్వుతూ.

" .... "

"ఏమిటి ఇవ్వాళ పదకొండు గంటలైనా కూకుకూడు లేదు. తమరికేం ఫ్లాస్కు దగ్గరుంది. హాయిగా శయనించారు. కడుపు నిండినవారికి ఆకలి బాధ యేం తెలుస్తుంది.. "

"మరి నే ననుకున్నారా, కొప్పడతారేమోనని భయపడేందుకు?"

"చాల్లే! తగ్గు అసలు యింతకీ ఆవిడ వంట చేస్తోందో లేదో"

"మరీ అంత అన్యాయం కాదులెండి" అంది మొఖం అదోమాదిరిగా పెట్టి.

"అయితే పందెం గెలవబోతున్నావన్న మాట!"

"ఆ" అని నవ్వింది.

ఇంతలో...

"అమ్మా రాధా! స్నానం చేయవచ్చు" అన్న పిలుపు వినబడ్డది.

"అమ్మయ్య యిప్పటికి బ్రతికాంరా" అనుకున్నా

భోజనమైంది. వక్కపొడి ఆయనకు కొంత యిచ్చి నేను కొంత వేసుకున్నా. రాధని కూడా భోంచేయమని చెప్పేను. నొప్పులతో బాధపడుతున్నట్లుగానే నటిస్తూ రాధ భోజనానికి వెళ్ళింది రావుగారు పేపరు చూస్తూ నాతో హాస్కా మొదలుపెట్టేరు.

"రాయలసీమలో కరువుని మన ఆంధ్రులంతా ఒక్కుమ్మడిగా ఆదుకోడమే గాక తక్కినవారు కూడా ఆదుకున్నారండి." అన్నాడు.

"అవును. అందుకనే యిప్పుడు కొంచం తగ్గుముఖం పట్టింది."

"ఈ సినిమా నటులు కూడా నడుం కట్టేరండి"

"ఇటువంటివాటికి వారు నడుం కట్టకపోతే యేమౌతుందండి. వేలు సంపాదించే లాయర్లు, డాక్టర్లు వారి స్వలాభాలు చూచుకోవడమే గాని యిటువంటివాటికి సహాయం చేయరు "

ఇంతలో అంటూ మంత్రసానిగారు ప్రవేశించారు.

"ఓ! రండి! రండి!" అన్నా.

"ఎల్లా వున్నయ్యండి నొప్పులు"

"లోపలున్నట్లుంది, చూడండి"

మంత్రసాని లోపలకు వెళ్లి మళ్లీవచ్చి-

"బహుశా రేపు ప్రసవం కావచ్చు" అంది.

"అయితే ఈ రాత్రికి ఫరావా లేదుగా అన్నా" "ఫరవాలే" దంది.

మంత్రసాని వెళ్లిపోయింది. "కొంచెం సేపు పడుకుంటాను మీరు కూడా పడుకోండ"ని చెప్పి, గదిలోవున్న మడతమంచం వాల్చుకుని, నిద్రపట్టక తెలుగు పత్రిక చూస్తున్నా. రావుగారు, ఆయన ధర్మపత్ని వంటింట్లో కాసేపేదో గుడగుడ లాడుకున్నారు. కొంచం శేపటికి మాధవరావుగారు నాదగ్గరకు వచ్చి కుర్చీ దగ్గరకు లాక్కొని,

"మోహన్‌రావుగారు" అన్నాడు.

"ఆ" "నిద్ర పట్టినట్లుంది" "లేదండి"

"మేము సాయంత్రం మూడు గంటల బండికి గుడివాడ వెళ్తున్నాము" అన్నాడు.

"అరె! అప్పుడే వెళ్తారా! ఇంట్లో

రేడియోలు తయారుచేయుటలో ఒక పెద్ద అభివృద్ధి



Model 407 U AC/DC Rs 375/
Model 407 A AC.. Rs 375/-

ఈ సంవత్సరపు రేడియో

టెస్లా

ఈ క్రొత్త టెస్లా 407 U మరియు 407 A సూపర్ హిట్ రేడియోలు అన్ని విధముల ముందంజ వేసినవి చక్కని వినికిడి, అందమైన ఆకారము, సరసమైన ధర లోటులేని యంత్ర సామగ్రితో చక్కని పనివాండ్రచే కూర్పబడి, ఇమిడికగానుండి జిగేలుయనే కాబినట్ కలిగి యుండును నమ్మదగిన వస్తువు కంటి కింపుగాను విన సొంపుగాను ఉండును

TESLA

టెస్లా (ఇండియా) రేడియో మాన్యు ఫాక్చరింగు కం. లిమిటెడ్,
యూనివర్సల్ ఇన్సూరెన్సు బిల్డింగు, సర్ పి యమ్ రోడ్డు,
బొంబాయి — 1.

BAA/T - f Telugu.

హైదరాబాదు సంస్థానముతో సహా దక్షిణ ఇండియాకు సోల డిస్ట్రిబ్యూటర్లు.

ఓబుల్ రెడ్డి (మద్రాసు) లిమిటెడ్,

పురుషోత్తం బిల్డింగ్సు, మౌంట్ రోడ్, మద్రాసు 2.

దానికి చూస్తే రేపు ప్రసవమౌతుందని మంత్రసాని చెప్పింది. నాలుగురోజులపాటుంటాననుకుంటే..." అన్నా అసంతృప్తిగా.

"అవునవును. వుండవలసినవాళ్లమే. మా రెండవ అమ్మాయికి గుడివాడలో సంబంధం చూడాలని వుంది మళ్లీవాడు ఇంకా రెండురోజులే యింటిదగ్గర వుంటాడుట. తరువాత అతనికి కాలేజీ వుందిట."

వీరి రెండో అమ్మాయిని నా స్నేహితుని కివ్వడానికి నిశ్చయించుకున్నారనీ వివాహం ఇంకా అయిదు నెల లుందని నా స్నేహితుడే ప్రొద్దున చెప్పేడు. నేను ఈ సంగతి ఆయనతో యెత్తకుండా పైకి

"ఓహో!" అన్నా.

"అందువల్లకాని లేకపోతే, ఈనెల రోజులు నడుం కట్టుకుని వుండేవాళ్ళం కాదా! అమ్మాయిని ఈ స్థితిలో విడిచిపెట్టి వెళ్ళటం మాకు యేమాత్రం యిష్టంలేదు."

"మామగారు! మీరట్లా అంటం యేమీ బాగాలేదు. మీరు కావలిస్తే ఆ సంబంధం చూడటం, నిశ్చయించడం నే చేస్తాను. మనిద్దరం వెళ్దాము కాని మీరు మాత్రం తప్పకుండా వుండిపోవాలి"

ఈమాటలు వినేటప్పటికి రావుగారు కొంచం మెత్తపడ్డాడు. చచ్చాంరా ఇక మనం పందెం ఓడినట్టే. అనుకున్నాను. ఇంతకీ నెక్‌లెస్ చేయించవలసిన రోజు వచ్చింది. నెక్‌లెస్‌కి యెంతవుతుందో అని ఆలోచిస్తున్నా. ఇంతలోకే రావుగారి భార్య ఆయన్ని పిలవడంవల్ల రావుగారు లోపలకు వెళ్లేరు

అరె! అరె! చివరదాక వచ్చిన పందాన్ని కొంచంలో పాడుచేశానే. అయిపోయిందానికి యేంచేస్తాను, అని ఆలోచిస్తున్నా. ఇంతలోకి రావుగారు నాదగ్గరకు వచ్చి-

"మా ఆడవాళ్లుకూడా అబ్బాయిని చూడాలనంటోంది. ఈ సాయంత్రానికి వెళ్ళి రేపొస్తాము" అన్నాడు

"సరే! మీయిష్టం"అన్నా భారమంతా ఆయనమీద వేసినట్లు. రాధ గదిలోకి వెళ్లి

"అమ్మాయి రాధా! వెళ్లి మళ్లీ రేపొస్తామమ్మా, కాస్త యివ్వాళకు ఓపికపట్టు" అన్నాడు.

"అదేమిటి మామయ్యా! అత్తయ్యనన్నా వుంచు. నాస్థితిచూచికూడా ఇలా వెళ్ళేవని తెలిస్తే నాన్నకు కోపం వస్తుంది" అంది, అలాంటే వుంటారని

"అవునమ్మా! నాకు తెలుసు. కాని ఆ సంబంధం గొడవకూడా యిప్పుడే వచ్చే,

"ఈ సంబంధ మొక్కటేనా ప్రపంచంలో. ఇది కాకపోతే యింకొకటి చూడవచ్చు. నా స్తితి చూచికూడా......"అంది

"అమ్మా! నీస్థితి నాకు తెలుసమ్మా. సంబంధాలు యెక్కడా దొరకడంలేదు. వున్న సంబంధాన్ని చేతులారా ... రేపు ఈపాటికియిక్కడుండకపోతే అప్పుడను."

"సరే మీయిష్టం" అంది వస్తున్న కన్నీటిని ఆపుకుంటూ.

రావుగారు బయటకు వెళ్లి నాలుగు సైకిల్ రిక్షాలు తీసుకువచ్చారు. రావుగారి ధర్మపత్ని పిల్లలతో ముందుగానే రిక్షా యెక్కి కూర్చుంది. రావుగారు రాధ గదిలోకి వెళ్ళి,

"వెళ్ళొస్తామమ్మా" అన్నారు.

"మంచిది" అంది ముక్తసరిగా.

నాదగరకు వచ్చి రావుగారు-

"వెళ్ళొస్తామండి. యేమీ అనుకోవద్దు. పరిస్థితులట్లా వచ్చినవి." అన్నాడు నా రెండుచేతులు పట్టుకొని.

మౌనంగా తల వూపేను.

"వెళ్ళొస్తామే రాధా" అని బజారులోనుండే కేక వేసింది రావుగారి ధర్మపత్ని.

రిక్షాలు వాయువేగ మనోవేగంతో సందుమలుపు తిరిగినై. నేను రాధ గదిలోకి వెళ్ళేను.

"ఏమిటి విశేషాలు! పందెం గెల్చేవే" అన్నా గర్వంగా.

"వెక్కిరించక్కర్లేదు లెండి" అంది రోషంగా.

"ఇప్పటికైనా చుట్టాలంటే అర్థమయిందా? ఇవ్వాళ నీకు నిజంగా నే నొప్పులు వచ్చివుంటే యేమయ్యేది. దూరపు బంధుత్వమంతా యింతేననుకో. ఆపదలో ఆదుకునే చుట్టాలు చాలా తక్కువ. ఇప్పుడు మనం ప్రత్యక్షంగా చూచాముగా!"

రాధ మౌనంవహించింది రోషంతో మాట్లాడినప్పుడు రాధ కళ్ళచివర కారిన నీళ్లు తుడిచాను.

ఆ మర్నాడే రాధచేత పందెం విషయం మా మామగారికి వుత్తరం వ్రాయించాను. మూడవ రోజుకల్లా నాగడియారానికి బంగారు గొలుసు వచ్చింది. కాని మాధవరావుగారు అప్పటికీ యిప్పటికీ అంతులేరు. ఇలా వుంటై నేటి చుట్టరికాలు. . ★

రెండు మహానగరాలు

(13-వ పేజీ తరువాయి)

నాదికాదు—నీ రహస్యాన్ని గౌరవిస్తాను—వాగ్దానం చేస్తున్నాను.'

'భగవంతుడు నిన్ను ఆశీర్వదిస్తాడు—వెళ్లొస్తాను'

లూసీ అరచేయి పెదవులకు హత్తుకుని, లేచి, ద్వారంవేపు నడుస్తున్నాడు.

'ఈ ప్రసక్తి మళ్లా యెప్పుడేనా ఎత్తుతానేమో అనుకోకు లూసీ! ఎన్నడూ ఈ ప్రసక్తి మళ్లా రాదు నే నిప్పుడు వెంటనే మరణించితే ఈ రహస్యం ఇక్కడితో ఎలా అంతరించిపోతుందో, అలాగే అంతరించిపోయిందనుకో—నీతో ఈ కాసేపూ ముచ్చటించటంవల్ల కలిగే ప్రయోజన మేమిటంటే—నాకు మృత్యువు ఆసన్నమైనప్పుడు, నా పతితహృదయంమీద నీ మనస్సులో జాలివున్నదనే మనశ్శాంతితో ప్రాణాలు విడుస్తాను'

ద్వారంలోనుంచి నిష్క్రమించబోతున్న ఆ దీనమూర్తిని చూసి, లూసీ పేగులు బాధగా కోసుకుపోయినై అరచేతిలోముఖం కప్పుకుని వలవలా యేడిచింది. అతను వెనక్కు తిరిగిచూచాడు.

'కలవరపడకు లూసీ! అలాంటి కరుణకు పాత్రుణ్ణి కాదగిన యోగ్యత లేవీ నాలో లేవు. ఒకటి రెండు గంటల్లో నీచాతినీచంగా సంచరిస్తూ, నీచాతి నీచులైన లోఫర్లతో కలిసి తప్పదాగి తూలుతూ నేను బజార్లవెంట తిరుగుతుంటే, అలాంటి జాలికీ, కరుణకు పాత్రుణ్ణి కాదని తెలుసుకుని విస్తుపోవలసి వస్తుంది. నాకోసం అలా బెంబేలుపడకు కాని నా మనస్సులో నీ మూర్తి యెప్పుడూ మెసులుతూనేవుంటుంది. ఈ సంగతి ఒక్కటీ జ్ఞాపకం పెట్టుకోమని మాత్రం కోరుతున్నాను.'

'తప్పకుండా జ్ఞాపకం పెట్టుకుంటాను సిడ్నీ'—

'మరొక తుదిమాట చెప్పిపోతాను—ఈనాటితో నీ సముఖానికి రావటం మానివేస్తున్నాను ఇది ఇప్పుడు చెప్పటం అప్రస్తుతమైనా నా మనస్సు చెప్పమంటోంది చెబుతున్నాను. నీ కోసం, నీ హృదయానికి ప్రియతముడైన వ్యక్తికోసం నేను ఏ త్యాగమైనా చెయ్యగలను. నా జీవితంలో అలాంటి అదృష్ట లేశమేదైనా వుండి, నాకు అలాంటి త్యాగం చెయ్యగల సావకాశం లభిస్తే మీ కోసం అమిత ఆనందంతో నేను మృత్యువును ఆలింగనం చేసుకుంటాను. నీవు ఆనందంతో మునిగితేలుతున్నప్పుడు అప్పుడప్పుడు కాస్త నన్ను జ్ఞప్తిలో వుంచుకో—నీకు ప్రేమపాత్రుడైన వ్యక్తిని రక్షించటానికి తన ప్రాణాన్ని త్యాగంచెయ్యగల వ్యక్తి ఒకడున్నాడని అనుకో సెలవు'—అతనిపాదాలు ద్వారంలోనుంచి బయటనున్న అంధకారంలోకి నడిచిపోయినై

★